708) సాళంగనాట

ప॥ తాముస్వతంత్రులు గారు దాసోహము నన లేరు । పామరపుదేహులకు పట్టరాదు గర్వము ॥

చ॥ పరగుబ్రహ్మాదులు బ్రహ్మమే తా మనలేరు హరికే । మొరవెట్టేరు ఆపదైతేను ।
ధరలో మనుజులింతే తామె దయివమనేరు । పొరి దాము చచ్చిపుట్టే పొద్దెరగరు ॥

చ॥ పండినవ్యాసాదులు ప్రపంచము కల్లనరు । కొండలుగా బురాణాల గొనియాడేరు ।
అండనే తిరిపెములై అందరినడిగి తా- । ముందుండి లేదనుకొనే రొప్పదన్నా మానరు ॥

చ॥ సనకాదియోగులు శౌరిభక్తిసేసేరు దు- । ర్జనులు భక్తివొల్లరు జ్ఞానులమంటా ।
నినుపయి శ్రీవెంకటేశ నిను జేరి మొక్కుతానే । అనిశము నిరాకారమనేరు యీద్రోహులు ॥